# ద్వితీయోపదేశ కాండము 4వ అధ్యాయము

## అనుసరింపవలసిన విధులు కట్టడలు

1 కాబట్టి ఇశ్రాయేలీయులారా, మీరు బ్రతికి మీ పితరుల దేవుడైన యెహోవా మీకిచ్చుచున్న దేశములోనికిపోయి స్వాధీనపరచు
కొనునట్లు, మీరు అనుసరింపవలసిన విధులను కట్టడలను నేను మీకు బోధించుచున్నాను వినుడి. 2 మీ దేవుడైన యెహోవా ఇచ్చిన
ఆజ్ఞలను మీ కాజ్ఞాపించుచున్నాను. వాటిని గైకొనుటయందు నేను మీకాజ్ఞాపించిన మాటతో దేనిని కలుపకూడదు, దానిలో నుండి
దేనిని తీసివేయకూడదు. బయల్పెయోరు విషయములో యెహోవా చేసినదానిని మీరు కన్నులార చూచితిరి గదా. బయల్పెయోరు వెంట
వెళ్లిన ప్రతి మనుష్యుని నీ దేవుడైన యెహోవా నీ మధ్యను ఉండకుండ నాశనము చేసెను. 4 మీ దేవుడైన యెహోవాను హత్తుకొనిన
మీరందరును నేటివరకు సజీవులైయున్నారు. 5 నా దేవుడైన యెహోవా నా కాజ్ఞాపించినట్లు మీరు స్వాధీనపరచుకొనబోవు దేశమున
మీరాచరింపవలసిన కట్టడలను విధులను మీకు నేర్పితిని. 6 ఈ కట్టడలన్నిటని మీరు గైకొని అనుసరింపవలెను. వాటినిగూర్చి
విను జనముల దృష్టికి అదే మీకు జ్ఞానము, అదే మీకు వివేకము. వారు చూచి – నిశ్చయముగా ఈ గొప్ప జనము జ్ఞానవివేచనలు
గల జనమని చెప్పుకొందురు. 7 ఏలయనగా మనము ఆయనకు మొఱ పెట్టునప్పుడెల్ల మన దేవుడైన యెహోవా మనకు సమీపముగా
నున్నట్టు మరి ఏ గొప్ప జనమునకు ఏ దేవుడు సమీపముగా నున్నాడు? 8 మరియు నేడు నేను మీకు అప్పగించుచున్న యీ ధర్మశాస్త్ర
మంతటిలో నున్న కట్టడలును నీతివిధులును గల గొప్ప జనమేది? 9 అయితే నీవు జాగ్రత్తపడుము; నీవు కన్నులార చూచినవాటిని
మరువకయుండునట్లును, అవి నీ జీవితకాలమంతయు నీ హృదయములోనుండి తొలగిపోకుండునట్లును, నీ మనస్సును బహుజాగ్రత్తగా
కాపాడుకొనుము. నీ కుమారులకును నీ కుమారుల కుమారులకును వాటిని నేర్పి 10 నీవు హోరేబులో నీ దేవుడైన యెహోవా సన్నిధిని
నిలిచియుండగా యెహోవా – నా యొద్దకు ప్రజలను కూర్చుము; వారు ఆ దేశము మీద బ్రదుకు దినములన్నియు నాకు భయపడ
నేర్చుకొని, తమ పిల్లలకు నేర్పునట్లు వారికి నా మాటలను వినిపించెదనని ఆయన నాతో చెప్పిన దినమునుగూర్చి వారికి తెలుపుము.
11 అప్పుడు మీరు సమీపించి ఆ కొండ దిగువను నిలిచితిరి. చీకటియు మేఘమును గాఢాంధకారమును కమ్మి ఆ కొండ ఆకాశము
వరకు అగ్నితో మండుచుండగా. 12 యెహోవా ఆ అగ్ని మధ్యనుండి మీతో మాటలాడెను. మాటలధ్వని మీరు వింటిరిగాని యే
స్వరూపమునుమీరు చూడలేదు, స్వరము మాత్రమే వింటిరి. 13 మరియు మీరు చేయవలెనని ఆయన విధించిన నిబంధనను, అనగా
పది ఆజ్ఞలను మీకు తెలియజేసి రెడు రాతి పలకలమీద వాటిని వ్రాసెను. 14 అప్పుడు మీరు నదిదాటి స్వాధీనపరచు కొనబోవు
దేశములో మీరు అనుసరించవలసిన కట్టడలను విధులను మీకు నేర్పవలెనని యెహోవా నా కాజ్ఞాపించెను. 15 హోరేబులో యెహోవా
అగ్నిజ్వాలల మధ్యనుండి మీతో మాటలాడిన దినమున మీరు ఏ స్వరూపమును చూడలేదు. 16 కావున మీరు చెడిపోయి భూమి
మీదనున్న యే జంతువు ప్రతిమనైనను 17 ఆకాశమందు ఎగురు రెక్కలుగల యే పక్షి ప్రతిమనైనను18 నేలమీద ప్రాకు ఏ పురుగు
ప్రతిమనైనను భూమి క్రిందనున్న నీళ్లయందలి యే చేప ప్రతిమనైనను ఆడు ప్రతిమనుగాని మగ ప్రతిమనుగాని, యే స్వరూపముగలిగిన
విగ్రహమును మీకొరకు చేసికొనకుండునట్లును, ఆకాశమువైపు కన్నులెత్తి 19 సూర్యచంద్ర నక్షత్రములైన ఆకాశసైన్యమును చూచి
మరల్చుకొల్పబడి; నీ దేవుడైన యెహోవా సర్వాకాశము క్రిందనున్న సమస్త ప్రజలకొరకు పంచి పెట్టినవాటికి నమస్కరించి వాటిని
పూజింపకుండునట్లును మీరు బహు జాగ్రత్త పడుడి. 20 యెహోవా మిమ్మును చేపట్టి నేడున్నట్లు మీరు తనకు స్వకీయజనముగా
నుండుటకై, ఐగుప్తుదేశములో నుండి ఆ యినుప కొలిమిలో నుండి మిమ్మును రప్పించెను. 21 మరియు యెహోవా మిమ్మును బట్టి నా
మీద కోపపడి నేను ఈ యొర్దాను దాటకూడదనియు, నీ దేవుడైన యెహోవా స్వాస్థ్యముగా నీకిచ్చుచున్న యీ మంచి దేశములో
ప్రవేశింపకూడదనియు ప్రమాణము చేసెను. 22 కావున నేను ఈ యొర్దాను దాటకుండ ఈ దేశముననే చనిపోదును; మీరు దాటి
ఆ మంచి దేశమును స్వాధీనపరచుకొనెదరు. 23 మీ దేవుడైన యెహోవా మీకు ఏర్పరచిన నిబంధనను మరచి, నీ దేవుడైన యెహోవా
నీ కాజ్ఞాపించినట్లు ఏ స్వరూపము కలిగిన విగ్రహమునైనను చేసికొనకుండునట్లు మీరు జాగ్రత్తపడవలెను.

**Deuteronomy 4 :*Earnest exhortations to obedience, and dissuasives from idolatry.*** 4:1
Now therefore hearken, O Israel, unto the statutes and unto the judgments, which I teach you, for to do *them,* that ye may live,
and go in and possess the land which the LORD God of your fathers giveth you. 4:2 Ye shall not add unto the word which I
command you, neither shall ye diminish *ought* from it, that ye may keep the commandments of the LORD your God which I
command you. 4:3 Your eyes have seen what the LORD did because of Baal-peor: for all the men that followed Baal-peor, the
LORD thy God hath destroyed them from among you. 4:4 But ye that did cleave unto the LORD your God *are* alive every one of
you this day. 4:5 Behold, I have taught you statutes and judgments, even as the LORD my God commanded me, that ye should
do so in the land whither ye go to possess it. 4:6 Keep therefore and do *them;* for this *is* your wisdom and your understanding in
the sight of the nations, which shall hear all these statutes, and say, Surely this great nation *is* a wise and understanding people.
4:7 For what nation *is there so* great, who *hath* God *so* nigh unto them, as the LORD our God *is* in all *things that* we call upon

him *for?* 4:8 And what nation *is there so* great, that hath statutes and judgments *so* righteous as all this law, which I set before you this day? 4:9 Only take heed to thyself, and keep thy soul diligently, lest thou forget the things which thine eyes have seen, and lest they depart from thy heart all the days of thy life: but teach them thy sons, and thy sons' sons; 4:10 *Specially* the day that thou stoodest before the LORD thy God in Horeb, when the LORD said unto me, Gather me the people together, and I will make them hear my words, that they may learn to fear me all the days that they shall live upon the earth, and *that* they may teach their children. 4:11 And ye came near and stood under the mountain; and the mountain burned with fire unto the midst of heaven, with darkness, clouds, and thick darkness. 4:12 And the LORD spake unto you out of the midst of the fire: ye heard the voice of the words, but saw no similitude; only *ye heard* a voice. 4:13 And he declared unto you his covenant, which he commanded you to perform, *even* ten commandments; and he wrote them upon two tables of stone. 4:14 And the LORD commanded me at that time to teach you statutes and judgments, that ye might do them in the land whither ye go over to possess it. 4:15 Take ye therefore good heed unto yourselves; for ye saw no manner of similitude on the day *that* the LORD spake unto you in Horeb out of the midst of the fire: 4:16 Lest ye corrupt *yourselves,* and make you a graven image, the similitude of any figure, the likeness of male or female, 4:17 The likeness of any beast that *is* on the earth, the likeness of any winged fowl that flieth in the air, 4:18 The likeness of any thing that creepeth on the ground, the likeness of any fish that *is* in the waters beneath the earth: 4:19 And lest thou lift up thine eyes unto heaven, and when thou seest the sun, and the moon, and the stars, *even* all the host of heaven, shouldest be driven to worship them, and serve them, which the LORD thy God hath divided unto all nations under the whole heaven. 4:20 But the LORD hath taken you, and brought you forth out of the iron furnace, *even* out of Egypt, to be unto him a people of inheritance, as *ye are* this day. 4:21 Furthermore the LORD was angry with me for your sakes, and sware that I should not go over Jordan, and that I should not go in unto that good land, which the LORD thy God giveth thee *for* an inheritance: 4:22 But I must die in this land, I must not go over Jordan: but ye shall go over, and possess that good land. 4:23 Take heed unto yourselves, lest ye forget the covenant of the LORD your God, which he made with you, and make you a graven image, *or* the likeness of any *thing,* which the LORD thy God hath forbidden thee.

## దేవుడైన యెహోవా

24 ఏలయనగా నీ దేవుడైన యెహోవా దహించు అగ్నియు రోషముగల దేవుడునైయున్నాడు. 25 మీరు పిల్లలను పిల్లల పిల్లలను కని ఆ దేశమందు బహుకాలము నివసించిన తరువాత మిమ్మును మీరు పాడుచేసికొని, యే స్వరూపము కలిగిన విగ్రహమునైనను చేసి నీ దేవుడైన యెహోవాకు కోపము పుట్టించి ఆయన కన్నుల యెదుట కీడుచేసిన యెడల 26 మీరు ఈ యొర్దాను దాటి స్వాధీనపరచుకొనబోవు దేశములో ఉండకుండ త్వరలోనే బొత్తిగా నశించిపోదురని భూమ్యాకాశములను మీ మీద సాక్షులుగా ఉంచుచున్నాను. ఆ దేశమందు బహు దినములుండక మీరు బొత్తిగా నశించిపోదురు. 27 మరియు యెహోవా జనములలో మిమ్మును చెదరగొట్టును; యెహోవా ఎక్కడికి మిమ్మును తోలివేయునో అక్కడి జనములలో మీరు కొద్దిమందే మిగిలియుందురు. 28 అక్కడ మీరు మనుష్యుల చేతపనియైన కఱ్ఱ రాతిదేవతలను పూజించెదరు; వి చూడవు, వినవు, తినవు, వాసన చూడవు. 29 అయితే అక్కడనుండి నీ దేవుడైన యెహోవాను మీరు వెదకినయెడల, నీ పూర్ణ హృదయముతోను నీ పూర్ణాత్మతోను వెదకునప్పుడు ఆయన నీకు ప్రత్యక్షమగును. 30 ఈ సంగతులన్నియు నీకు సంభవించిన తరువాత నీకు బాధ కలుగునప్పుడు అంత్యదినములలో నీవు నీ దేవుడైన యెహోవా వైపు తిరిగి ఆయన మాట వినినయెడల 31 నీ దేవుడైన యెహోవా కనికరముగల దేవుడు గనుక నిన్ను చెఇయ్యవిడువడు; నిన్ను నాశనము చేయడు; తాను నీ పితరులతో ప్రమాణముచేసిన నిబంధనను మరిచిపోడు. 32 దేవుడు భూమిమీద నరుని సృజించిన దినము మొదలుకొని నీకంటె ముందుగా నుండిన మునుపటి దినములలో ఆకాశముయొక్క యీ దిక్కునుండి ఆకాశముయొక్క ఆ దిక్కు వరకు ఇట్టి గొప్ప కార్యము జరిగెనా? దీనివంటి వార్త వినబడెనా? అని నీవు అడుగుము 33 నీవు దేవుని స్వరము అగ్ని మధ్యనుండి మాటలాడుట విని నట్లు మరి ఏ జనమైనను విని బ్రదికెనా? 34మీ దేవుడైన యెహోవా ఐగుప్తులో మీ కన్నుల యెదుట చేసినవాటన్నిటి చొప్పున ఏ దేవుడైనను శోధనలతోను సూచక క్రియలతోను మహత్కార్యములతోను యుద్ధముతోను బాహుబలముతోను చాచిన చేతితోను మహా భయంకర కార్యములతోను ఎప్పుడైనను వచ్చి ఒక జనములోనుండి తనకొరకు ఒక జనమును తీసికొనయత్నము చేసెనా? 35 అయితే యెహోవా దేవుడనియు, ఆయన తప్ప మరియొకడు లేడనియు నీవు తెలిసికొనునట్లు అది నీకు చూపబడెను. 36 నీకు బోధించుటకు ఆయన ఆకాశమునుండి తన స్వరమును నీకు వినిపించెను; భూమిమీద తన గొప్ప అగ్నిని నీకు చూపినప్పుడు ఆ అగ్ని మధ్యనుండి ఆయన మాటలను నీవు వింటివి. 37 ఆయన నీ పితరులను ప్రేమించెను గనుకవారి తరువాత వారి సంతానమును ఏర్పరచుకొనెను. 38 నీకంటె బలమైన గొప్ప జనములను నీముందరనుండి వెళ్లగొట్టి నిన్ను ప్రవేశపెట్టి ఆయన నేడు చేయుచున్నట్లు వారి దేశమును నీ స్వాస్థ్యముగా ఇచ్చుటకై నీకు తోడుగా నుండి ఐగుప్తులోనుండి తన మహాబలము చేత నిన్ను వెలుపలికి రప్పించెను. 39 కాబట్టి పైనున్న ఆకాశమందును క్రిందనున్న భూమియందును యెహోవాయే దేవుడనియు, మరియొక దేవుడు లేడనియు నేడు నీవు ఎరిగి జ్ఞాపకమునకు తెచ్చుకొనుము 40 మరియు నీకును నీ తరువాత నీ సంతానపు వారికిని క్షేమము కలుగుటకై నీ దేవుడైన యెహోవా సర్వకాలము నీకిచ్చుచున్న దేశములో నీవు దీర్ఘాయుష్మంతుడగునట్లు నేడు నేను నీ కాజ్ఞాపించు ఆయన కట్టడలను ఆజ్ఞలను నీవు గైకొనవలెను.

***The LORD is God*** 4:24 For the LORD thy God *is* a consuming fire, *even* a jealous God. 4:25 When thou shalt beget
children, and children's children, and ye shall have remained long in the land, and shall corrupt *yourselves,* and make a graven
image, *or* the likeness of any *thing,* and shall do evil in the sight of the LORD thy God, to provoke him to anger: 4:26 I call
heaven and earth to witness against you this day, that ye shall soon utterly perish from off the land whereunto ye go over Jordan
to possess it; ye shall not prolong *your* days upon it, but shall utterly be destroyed. 4:27 And the LORD shall scatter you among
the nations, and ye shall be left few in number among the heathen, whither the LORD shall lead you. 4:28 And there ye shall
serve gods, the work of men's hands, wood and stone, which neither see, nor hear, nor eat, nor smell. 4:29 But if from thence
thou shalt seek the LORD thy God, thou shalt find *him,* if thou seek him with all thy heart and with all thy soul. 4:30 When thou
art in tribulation, and all these things are come upon thee, *even* in the latter days, if thou turn to the LORD thy God, and shalt be
obedient unto his voice; 4:31 (For the LORD thy God *is* a merciful God;) he will not forsake thee, neither destroy thee, nor forget
the covenant of thy fathers which he sware unto them. 4:32 For ask now of the days that are past, which were before thee, since
the day that God created man upon the earth, and *ask* from the one side of heaven unto the other, whether there hath been *any
such thing* as this great thing *is,* or hath been heard like it? 4:33 Did *ever* people hear the voice of God speaking out of the midst
of the fire, as thou hast heard, and live? 4:34 Or hath God assayed to go *and* take him a nation from the midst of another *nation,*
by temptations, by signs, and by wonders, and by war, and by a mighty hand, and by a stretched out arm, and by great terrors,
according to all that the LORD your God did for you in Egypt before your eyes? 4:35 Unto thee it was shewed, that thou mightest
know that the LORD he *is* God; *there is* none else beside him. 4:36 Out of heaven he made thee to hear his voice, that he might
instruct thee: and upon earth he shewed thee his great fire; and thou heardest his words out of the midst of the fire. 4:37 And
because he loved thy fathers, therefore he chose their seed after them, and brought thee out in his sight with his mighty power out
of Egypt; 4:38 To drive out nations from before thee greater and mightier than thou *art,* to bring thee in, to give thee their land
*for* an inheritance, as *it is* this day. 4:39 Know therefore this day, and consider *it* in thine heart, that the LORD he *is* God in
heaven above, and upon the earth beneath: *there is* none else. 4:40 Thou shalt keep therefore his statutes, and his commandments,
which I command thee this day, that it may go well with thee, and with thy children after thee, and that thou mayest prolong *thy*
days upon the earth, which the LORD thy God giveth thee, for ever.

## చంపినవాడు పారిపోవుటకు పురములు

41 అంతకుముందొకడు పగపట్టక పరాకున తన పొరుగు వాని చంపిన యెడల 42 చంపినవాడు పారిపోవుటకు మోషే
తూర్పుదిక్కున, యొర్దాను ఇద్దరిని మూడు పురములను వేరుపరచెను. అట్టివాడెవడైనను ఆ పురములలో దేనిలోనికినైనను పారిపోయి
బ్రదుకును. 43 అవేవనగా రూబేనీయులకు మైదానపు దేశారణ్యమందలి బేసెరును, గాదీయులకు గిలాదులో నున్న రామోతును,
మనష్షీయులకు బాషానులోనున్న గోలాను అనునవే.

***Cities of refuge appointed.*** 4:41 Then Moses severed three cities on this side Jordan toward the sunrising; 4:42 That the
slayer might flee thither, which should kill his neighbour unawares, and hated him not in times past; and that fleeing unto one of
these cities he might live: 4:43 *Namely,* Bezer in the wilderness, in the plain country, of the Reubenites; and Ramoth in Gilead, of
the Gadites; and Golan in Bashan, of the Manassites.

## మోషే ఇశ్రాయేలీయులకిచ్చిన ధర్మశాస్త్రము

44 మోషే ఇశ్రాయేలీయులకిచ్చిన ధర్మశాస్త్రము ఇది. 45 ఇశ్రాయేలీయులు ఐగుప్తులోనుండి వెలుపలికి వచ్చుచుండగా
46 యొర్దాను ఇద్దరిని బేత్పయోరు ఎదుటి లోయలో హెష్బోనులో నివసించిన అమోరీయులరాజైన సీహోను దేశమందు 47 మోషే
ఇశ్రాయేలీయులకు నియమించిన శాసనములు కట్టడలు న్యాయవిధులు ఇవి. 48 మోషేయు ఇశ్రాయేలీయులును ఐగుప్తులో నుండి
వచ్చుచు ఆ సీహోనును హతముచేసి అతని దేశమును, యొర్దాను ఇద్దరిని ఉదయదిక్కున నున్న బాషాను రాజైన ఓగు యొక్క దేశమును,
అర్నోను ఏటి దరినున్న అరోయేరు మొదలుకొని హెర్మోనను సీయోను కొండవరకున్న అమోరీయుల యిద్దరు రాజులదేశమును,
49 పిస్గా మాటలకు దిగువగా అరాబా సముద్రమువరకు తూర్పు దిక్కున యొర్దానుఅద్దరి అరాబా ప్రదేశమంతయు స్వాధీనపరచుకొనిరి.

***Introduction to the Law*** 4:44 And this is the law which Moses set before the children of Israel: 4:45 These *are* the
testimonies, and the statutes, and the judgments, which Moses spake unto the children of Israel, after they came forth out of
Egypt, 4:46 On this side Jordan, in the valley over against Beth-peor, in the land of Sihon king of the Amorites, who dwelt at
Heshbon, whom Moses and the children of Israel smote, after they were come forth out of Egypt: 4:47 And they possessed his
land, and the land of Og king of Bashan, two kings of the Amorites, which *were* on this side Jordan toward the sunrising; 4:48
From Aroer, which *is* by the bank of the river Arnon, even unto mount Sion, which *is* Hermon, 4:49 And all the plain on this side
Jordan eastward, even unto the sea of the plain, under the springs of Pisgah.